# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం | 15 | జూలై | 2025 | పేజీలు: 4






## ఫ్రీ ఫైర్ గేమ్స్‌తో విద్యార్థుల భవిష్యత్తు తారుమారు

4

పిచ్చెక్కిస్తున్న యువత కేరింతలు

విద్యార్థుల జీవితాన్ని కాలరాస్తున్న గేమ్‌ను నిషేధించాలంటున్న విద్యావేత్త ఆమంద శంకర్



## ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి

*జిల్లా కలెక్టర్ రాజర్షి షా*

*ప్రజావాణిలో 131 దరఖాస్తులు*

**ఆదిలాబాద్, జూలై 14 (ప్రజాజ్యోతి):** ప్రజావాణిలో ప్రజలు సమర్పిం చే దరఖాస్తులను పరిశీలించి తక్షణమే వాటికి పరిష్కరించా లని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశిం చారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమం లో జిల్లా కలె క్టర్ రాజర్షి షా, అదనపు కలెక్ట ర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోనిలతో కలిసి వివిధ ప్రాం తాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి వివిధ సమస్యల పై సమర్పించిన దరఖా స్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధి త అధికారులకు ఇస్తూ తక్షణ మే పరిష్కరించాలని ఆదేశిం చారు.ఈ సందర్భంగా ఆయా శాఖల కు సంబంధించిన 131 దరఖాస్తులను స్వీకరిం చడం జరిగిందని తెలిపారు.అనంతరం సీఎం ప్రజావాణి పెండింగ్ దర ఖాస్తులపై ఆరా తీసి త్వరగా పరిష్కరించాలని అన్నారు. అ లాగే ప్రత్యేక అధికారులు రెసి డెన్షియల్ పాఠశాలలు, హాస్ట ల్స్, రోజూ వారి మెనూ, ఉద యం, మధ్యహ్నాం, రాత్రి భోజ నం, స్నాక్స్ తదితర పర్యవేక్షిం చాలని, శానిటేషన్, రిజిస్ట్రేష న్ లు, ఆన్ లైన్ చేకింగ్, టీచ ర్స్ రౌజు స్కూల్స్ కి వస్తున్నా రా లేదా ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ఎలా జరుగుతుం ది, తదితర ఆకస్మిక తనిఖీలు చేయాలనీ, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు త మ తమ శాఖల పనితీరును ఆరా తీయాలని అన్నారు.

పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆద్వర్యంలో డిజిటల్ ఎంప్లా య్ మెంట్ ఎక్స్చేంజ్ తెలంగాణ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ గ్రీవెన్స్ లో ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



2

## గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలలను సందర్శించిన ఎంపి జి .నగేష్



4

## కేజీబీవీ విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు

*కలెక్టర్ అభిలాష అభినవ్*

# అదిలాబాదులో ఘనంగా భీమన్న దేవుడి పండుగ

*పాల్గొన్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్*



**ఆదిలాబాద్, జూలై 14 (ప్రజాజ్యోతి ):** ఆదిలాబాద్ లో భీమన్న పం డుగ వేడుకలను ముదిరాజ్ కులస్తులు సోమవారం ఘనం గా జరుపుకున్నారు. పట్టణం లోని గాంధీ పార్క్ లో గల భీ మన్న ఆలయంలో పండగ సం దడి కనిపించింది. వేడుకల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ము ఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ యనకు నిర్వాహకులు సాద రంగా స్వాగతం పలికారు. ఆల యాన్ని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే తో పాటు అతిథులను శాలు వాలతో ఘనంగా సత్కరించా రు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల సమస్య ల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామన్నారు. భీమన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తాన ని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బిజెపి నాయకు లు పాల్గొన్నారు.

# అత్యవసర సేవల కోసం

## డయల్ 100 వాహనాలకు జిపిఎస్ పరికరాల సదుపాయం

**వేగవంతంగా ప్రజాసేవలు .. ఎస్పీ జి జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 14 (ప్రజాజ్యోతి ):** ప్రజలకు అత్యవసర సేవలు వేగవంతం అయ్యేందుకు ఇకపై డయల్ 100 వాహనాలకు జిపిఎస్ పరకలాలను అమరుస్తున్నట్లు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అన్నారు ఈ ఆధునిక టెక్నాలజీ సహాయంతో ఘటన స్థలానికి పోలీసులు వేగంగా చేరుకుంటారని వాహనాల గమ్య స్థితిగతుల వంటి సమాచారం సరైన టైంలో జిల్లా కంట్రోల్ రూమ్ అందుబాటులోకి వస్తుందని ఎస్పీ వివరించారు ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లాలో సమర్థవంతమైన పోలీస్ పలు సమస్యల నిర్వహణలో రకరకాల సేవలు అందిస్తున్న తరుణంలో మరొక కొత్త పుంతలో 100 డైల్ వాహన సేవలు మరింత వేగవంతం కానడం దృశ్య నిర్మల్ పోలీసుల్ని ప్రశంసిస్తున్నారు నిజమైన సంఘటనలకే 100 డైల్ వాడుకొని ప్రజలు తమ అపాయ ఇతరత్రా సౌకర్యాలు వినియోగించుకోవాలని ఎస్పీ జానకి షర్మిల కోరారు.

# సంఘ భవనంలో నిల్వ ఉన్న కలప పట్టివేత

**ఖానాపూర్ జూలై 14 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల ఓ సంఘ భవనంలో అక్రమంగా నిలువ ఉంచిన కలపను అటవీశాఖ అధికారులు సోమవారం పట్టుకున్నారు విశ్వసనీయ సమాచారం మేరకు టేకు కలపను పట్టుకొని కేసు నమోదు చేసి స్థానిక అటవీశాఖ కార్యాలయానికి తరలించామని అన్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి కలప విలువతో పాటు ఈ అక్రమానికి పాల్పడిన వ్యక్తులు ఎవరో తెలుసుకుంటామని అటవీ శాఖ ఉన్నతాధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు కే రత్నయ్య ఎస్ శ్రీనివాస్ కుతుబుద్దీన్ ఎఫ్ బి ఓ లు నారాయణ నవీన్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పశువుల వ్యాపారి వద్ద దౌర్జ న్యం చేసిన ఇద్దరిపై కేసు నమో దు ఒకరి అరెస్ట్, రిమాండ్

- ప్రధాన నిందితుడి పరారీ, అ న్వేషణను ప్రత్యేక బృందం ఏర్పాటు
- విచారణలో ఇంకా ఎవరి హస్త ము ఉన్న వారిపై చట్ట ప్రకారం చర్యలు
- నిజామాబాద్ పశువుల వ్యా పారి వద్ద డబ్బులు వసూలు చేసిన ముఠా
- ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్ట ర్ సిహెచ్ కరుణాకర్ రావు




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14 (ప్రజాజ్యోతి ):** పశువుల వ్యాపారి వద్ద దౌర్జ న్యం చేసిన ఇద్దరిపై కేసు నమో దు చేసి ఒకరిని అరెస్టు చేసి రి మాండ్ కు తరలించినట్లు ఆది లాబాద్ రెండవ పట్టణ ఇన్స్పె క్టర్ సిహెచ్ కరుణాకర రావు తెలిపారు. సుమారు 15-20 రో జుల క్రితం జరిగిన ఘటనకు సంబంధించి, సోమవారం మ ధ్యాహ్నం 3:00 గంటలకు మొ హమ్మద్ సలీం ఖురేషీ (వయ స్సు: 48 ఏళ్లు), వృత్తి: వ్యాపా రం, నివాసం: జంకంపేట్, యే డపల్లి మండలం, నిజామాబా ద్ జిల్లా, ఆదిలాబాద్ టూ టౌ న్ పట్టణ పోలీసులకు ఫిర్యా దు చేశారు. ఫిర్యాదులో పేర్కొ న్న వివరాల ప్రకారం, పశు వుల కొనుగోలు, అమ్మకానికి సంబం ధించిన వ్యాపారం చేస్తున్న స మయంలో, ఆదిలాబాద్‌కు చెం దిన ఇద్దరు వ్యక్తులు దుర్గ సత్త న్న (గడియార్ మొహల్లా) మ జార్ (ఖుర్షీద్ నగర్) అతని వ్యాపారాన్ని అడ్డుకుంటూ, డ బ్బులు ఇవ్వాలని బెదిరించార ని తెలిపారు. ఖుర్షీద్ నగర్ కాలనీలోని సిడబ్ల్యుసి గోడౌన్ సమీపంలో వాహనం ఆపి, డ బ్బులు ఇవ్వకపోతే చంపేస్తా మని, వాహనం తీసుకుంటామ ని బెదిరించారని, భయంతో మ జార్‌కు రూ. 30,000/-, దు ర్గ సత్తన్నకు రూ. 20,000/- మొత్తంగా రూ. 50,000/- నగ దు ఇచ్చినట్లు తెలిపారు. అం తేకాక, అదే విధంగా షేక్ మా న్సూర్ (తాటిగూడ), షేక్ జావీ ద్ (ఆర్మూర్) అనే ఇతర వ్యా పారుల నుండి కూడా డబ్బు లు వసూలు చేసినట్టు ఫిర్యా దులో వెల్లడించారు. ఈ మేరకు ఇద్దరు నిందితులపై సంబంధి త సెక్షన్ల కింద కేసు నమోదు చే సి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపా రు. ఈ దర్యాప్తులో డబ్బులు వసూలు చేసిన నిందితులలో ఇంకెవరిదైనా హస్తం ఉన్నదని తేలిన వారిపై చట్ట ప్రకారం చ ర్యలు తీసుకో బడతాయని తె లిపారు. నిందితుడికి 14 రోజు ల జ్యూడిషల్ రిమాండ్ తర లించడం జరిగిందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో టూ టౌ న్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య గురుకుల, గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలల ను సందర్శించిన ఎంపి జి . నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14 (ప్రజాజ్యోతి ):** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని ఏకలవ్య, పిట్ట బొంగరం ఆశ్రమ పాఠశా లలను పాఠశాలను ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు గోడం నగేష్ సోమవారం సాయంత్రం సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదుల్లో వి ద్యార్థులను పలకరిస్తూ పాఠ శాలల్లోని మౌలిక వస్తువులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో వారితో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి రాజుగారు, సీనియర్ నాయకులు సిడం భీమ్రావు, నాయకులు కనపర్తి చంద్రకాంత్, మిశ్రమం తుకారం ఉన్నారు.



# పరస్పర సహకారంతో అభివృద్ధి

*రెడ్డి మహిళల సమావేశం*



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, . జూలై 14 (ప్రజాజ్యోతి ):** రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మహిళలంతా పరస్పర స్నేహపురకంగా ఉంటూ అభివృద్ధి పథంలో సాగాలని ఆర్గనైజర్ కేశపెల్లి ఇందిర అన్నారు . నిర్మల్ ఏ. ఎన్. రెడ్డి కాలనీ క్లబ్ హౌస్‌లో సోమవారం రెడ్డి మహిళల సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశపెల్లి ఇందిర మాట్లాడుతూ రెడ్డి మహిళ లంతా సంఘటితంగా ఉండాలని సూచించారు. సుస్థిరమైన అభివృద్ధికి పటిష్ట మైన ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. దానిని ఆచరించడానికి గాను అందరు సహకరించాలన్నారు. మహిళా సాధికారతకు ఉన్న అవకాశాలని వినియోగించుకోవాలని కోరారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి అన్నారు. ఆయా ప్రాంతాలను ఎంచుకొని మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లోల వినోద ,స్వర్ణ రెడ్డి ,విమల రవీందర్ రెడ్డి, సౌజన్య శిరీష ,సౌజన్య, గీత తదితరులు పాల్గొన్నారు .

# షెడ్యూల్ ట్రైబ్ వ్యక్తిని కులం పేరుతో దూషించి గొడ్డలితో కొట్టిన వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష

- రూ 2000 జరిమానా విధిం చిన ఎస్సీ,ఎస్టీ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కుమార్ వివేక్
- కోర్టులో శిక్షలు పడుతూ నేరస్తు లలో మార్పులు రావాలని ఆ కాంక్ష
- శిక్ష పడటం లో కృషి చేసిన పో లీసు సిబ్బందిని అభినందించి న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో జూలై 14 (ప్రజాజ్యోతి ):** జైనథ్ మండలానికి చెందిన గూడ గ్రామస్థుడు బాధితుడు మడవి రాజు తన భార్యతో క లిసి తేదీ 31.01.2022 న ఉద యం తన బంధువుల ఇంటికి పిట్టగూడా గ్రామానికి వెళ్లి తిరిగి రాత్రి 8 గంటల సమ యం లో గూడ గ్రామానికి వ స్తుండ గా అదే గ్రామస్తుడు నిందితు డు బండారి దేవన్న (62) రాములు అనే వ్యక్తి దారి కి అ డ్డుగా వచ్చి మద్యం తాగడాని కి డబ్బులు అడగగా, నా దగ్గర లేవు రేపు ఇస్తాను అని తిరిగి వెళుతుండగా, గోండోడ (కులా న్ని చెబుతూ అవమానించి) డ బ్బులు ఇవ్వు అని తిట్టినాడు. ఇంకా గొడ్డలి పట్టుకొని వచ్చి తనను వెనక నుండి కొట్టగా త న కుడి కన్ను కనత భాగంలో దెబ్బ తగిలి గాయం కాగా వెం టనే మడావి రాజు 108 అం బులెన్స్ లో రిమ్స్కు తరలించి చికిత్సను అందించారు. మడా విరాజు దరఖాస్తు మేరకు అప్ప టి జైనథ్ ఎస్సై బిట్ల పెర్సస్ కే సు నమోదు చేయగా డిఎస్పి వి ఉమేందర్ దర్యాప్తు చేసి సెక్ష న్ 294 బి 324 ఐపిసి 3 (1)(%తీ)(ం) 43 (2)(ఋ%) 7 ఎస్సీ ఎ స్టీ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి చార్జిషీటు దాఖలు చేశారు. ప్ర త్యేక పిపి ముస్కు రమణా రె డ్డి 12 మంది సాక్షులను విచా రించి నేరం రుజువు చేయగా ప్రత్యేక న్యాయమూర్తి ఎస్సీ, ఎస్టీ కోర్టు కుమార్ వివేక్ తీర్పు ను వెలువరిస్తూ బండారి దేవ న్నకు పైన సెక్షన్ 324 ఐపిసి కింద ఆరు నెలల పాటు సాధా రణ జైలు,రూ 500/- జరిమా నా, 3(1)(2) ప్రకారం ఆరు నె లలు జైలు, 2000 రూపాయ ల జరిమానా, 3 (1)(%ం%)ప్రకా రం ఆరు నెలల జైలు శిక్ష రూ 500 జరిమానా, మొత్తం అన్ని సెక్షన్లకి కలిపి ఆరు నెలల జైలు శిక్ష రూపాయల జరిమానా విధించారు. ఈ కేసు లో కోర్టు డ్యూటీ అధికారి ఎంఏ జమీర్, జైనథ్ సిఐ డి సాయినాథ్, కో ర్టు లైసెన్ అధికారి పండరి సా క్షులను ప్రవేశ పెట్టడంలో కీలక పాత్ర పోషించిన సిబ్బందిని జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పీఎస్ ప్రత్యేకంగా అభినందిం చారు.

# జీవో 49ని తక్షణమే రద్దు చేయాలి

## ఐటిడిఏ కార్యాలయం ఎదుట తుడుం దెబ్బ నాయకులధర్నా



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14 (ప్రజాజ్యోతి ):** అడవులపై నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసి గిరిజనులకు పెను శాపంగా మారిన 49 జీవోను తక్షణమే రద్దుచేసి ఆదివాసి గిరిజనుల కు రక్షణ కల్పించాలని తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. ఉట్నూర్ ఐటీడీఏ ప్రా జెక్టు అధికారికి సోమవారం ఆదివాసీ హక్కుల పోరాట స మితి (తుడుందెబ్బ) నాయ కు లు ఒక వినతిపత్రం సమర్పిం చారు.కుమ్రం భీం జిల్లా ఆదివా సులు నివశిస్తున్న ప్రాంతము ఈ జి ఓ నెంబర్ 49 ని తీసుకు వచ్చి వారి పొట్ట గొడుతున్నా రని ఆరోపించారు. ఎటువంటి గ్రామ సభలు నిర్వాహించ కుం డా, గ్రామ సభల తిర్మాణాలు చేయకుండా, జిఓ.49 తీసుక రా వడంతో ఆదివాసులు నిర్వి ర్యం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామము జిఓ 49 పై సభలు ఏర్పాటు చేసి రద్దు చేయుటకు తీర్మా న ము చేయడం జరిగిందని, ఆది వాసి గిరిజన సంఘాలు, తు దుందెబ్బ రాయి సెంటర్, రాజ్ గోండ్ సేవ సమితి కుల సంఘా లు, ఉద్యోగ ఉపాధ్యాయ సం ఘాలు కలిసి భారీ ఎత్తున 49 జి.ఓ రద్దు అయ్యేంత వరకు ఉ ద్యమాలు చేయాల్సి వస్తుంద ని హెచ్చరిస్తూ దీని పై ద్రుష్టి సా రించి పై అధికారులకు తెలియ జేయ్యాలని కోరారు.

ఈ కార్య క్రమం లో ఆదివాసి గిరిజన సం ఘ ప్రతినిదులు గోడం గణేష్ తుడుం దెబ్బరాష్ట్ర వర్కింగ్ ప్ర సిడెంట్ పుర్కబాపురావు తు దుందెబ్బ రాష్ట్ర నాయకులు, పంద్రం జైవంత్ రావ్ తుడుందె బ్బ గౌరవ అధ్యక్షులు,పెందోర్ దాది రావు తుడుందెబ్బ ఆది లాబాద్ జిల్లా అధ్యక్షులు, కు డిమేత తిరుపతి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తోడసం నాగోరావు, ఇంద్రవెల్లి రగల్ జెండా అధ్యక్షులు, మెస్రం నా గనాథ్ ఆదివాసీ సలహా దారు డు, కుంరం శ్యాంరావ్ తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు జుగ్న క్. భరత్ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ గౌరవ అధ్యక్షులు ఇంద్రవెల్లి, ఆ త్రం పరమేశ్వర్, తుడుం దెబ్బ నార్నూర్ ఉపాధ్యక్షులు తది తరులు ఉన్నారు.

**సిరికొండలో...**

అటవీ ప్రాంతం నుంచి ఆదివా సి గిరిజనుల ను వేరు చేయ డం కోసం తెచ్చిన జిఓ 49 ని తక్షణమే రద్దు చేయాలని ఆది వాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ తుకారాం కు మండల తుడుం దెబ్బ నాయకులు ఒక వినతి పత్రం సమర్పించారు. అడవి ని నమ్ముకొని, అటవీ ప్రాంతం లో నివసిస్తున్న ఆదివాసి గిరిజ ను లకు అవాసం లేకుండా చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు కుట్రలు చేస్తున్నారని, అందులో భాగంగానే జిఓ 49 ని తీసుకు వచ్చారని ఆరోపిం చారు. ఈ జిఓ వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వేలాది మంది గిరిజనులు నిరాశ్రయు లు అయ్యే ప్రమాదం ఏర్పడిం దని, ఆదివాసీల చట్టాలను అ మలు చేయవలసింది పోయి చట్టాల పేరుతో ఆదివాసుల అనిచివేతకు గురిచేసే కుట్ర చేస్తున్నారని, అమాయక ఆది వాసిల గ్రామాలను అన్యా యంగా కాలి చేద్దామనే ప్రక్రియ ఆపేసి జీఓనంబర్ 19 రద్దు చేయలని, ఆదివాసి హక్కుల పోరాటసమితి (తుడుందెబ్బ) మండల కమిటి నాయకులు రెవెన్యూ అదికారీకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆది వాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) మండల నాయ కులు కుంరం యదవ్ రావు, కోట్నాక్ పాండు, తొడసం అమృ త్ రావ్, కుంరం రఘురాం పాల్గొన్నారు.

---

# నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్ యజమానులను దౌర్జన్యం చేసి హద్దులు తొలగించిన 8 మందిపై కేసు నమోదు

- అయిదుగురు అరెస్ట్
- బాధితుల ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- భూ బాధితులు నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించొచ్చు
- అధికారిక రిజిస్ట్రేషన్ ఉన్న ప్లా ట్‌లో అక్రమంగా ప్రవేశించి బెది రింపులు ఫెన్సింగ్ ధ్వంసం, 8 మందిపై కేసు నమోదు
- మిగిలిన నిందితులను పట్టుకో వడం డానికి ప్రత్యేక బృందం ఏర్పాటు
- ఆదిలాబాద్ డిఎస్పీ యల్ జీవ న్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14 (ప్రజాజ్యోతి ):** నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్ యజమానులపై దౌర్జన్యం చేసి హద్దులు తొలగించిన ఎనిమిది మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి ఐదుగురిని అరెస్టు చేసిన ట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఆస్తిని నష్టపరిచి చంపేస్తారని నిందితులు బెదిరించారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు భూ బాధితులు నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదిం చాలని అధికారిక రి జిస్ట్రేషన్ ఉన్న ప్లాట్లు అక్రమం గా ప్రవేశించి బెదిరింపులు చేసి పెన్షన్ చేసిన 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన వి వరించారు. మిగిలిన నిందితు లను పట్టుకోవడం కోసం ప్రత్యే క బృందం ఏర్పాటు చేసి గాలి స్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలను మోసం చేసే ఎంతటి వారినైనా విడిచి పెట్టేది లేదని ఆయన హెచ్చరిం చారు. ఆది లాబాద్ పట్టణం లోని బొక్కల గూడా, మావల కాలనీలకు చెందిన సయ్యద్ హైమద్, పత్తి ముజ్జు ఏ మహ్మద్ ముజాహిద్(54), బద్కా మొహల్లా, వ కులా భరణం ఆదినాథ్, ఇస్మా యిల్ ఏ తౌఫిక్ ఏ మహ్మద్ తౌఫీక్ అహ్మద్,( 33), షేక్ ఆ బిద్( 28), అతిక్, షేక్ అదిల్, (24), సర్ల బుచన్నా ఏ సరళ పొచన్నా, (54) కేఆర్‌కేకాలనీ కి చెందిన కేసులు నమోదు చే సినట్లు తెలిపారు. గుడి హ త్నూర్ మండలానికి చెందిన జాధవ్ రమేశ్ అనే వ్యక్తి ఆది లాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. వివరాల ప్రకారం, జాధవ్ రమేశ్ తన త ల్లి జాధవ్ సుందరాబాయి పేరు మీదగా నల్ల పద్మ అనే మహిళ నుండి 2004లో ఆదిలాబాద్ పట్టణంలోని సర్వే నెం. 68/బ/44/1, ప్లాట్ నెం. 91 (30X50) ని రిజిస్ట్రేషన్ డాక్యుమెం ట్ నెం. 1233/2004, తేదీ: 02.04.2004 ద్వారా కొనుగో లు చేసినట్టు తెలి పారు. అప్ప టి నుంచి వారు ఆ ప్రాంతంలో నివాసం ఉంటూ, ప్లాట్ చుట్టూ గోడలు, ఫెన్సింగ్ నిర్మించారు. పక్కా పత్రాలు ఉన్నప్పటికీ, ప లువురు దుండగులు అక్రమం గా వారి స్థలంలోకి ప్రవేశించి గోడలు ధ్వంసం చేశారు.2023 జనవరి 21న ఉదయం 11 గం టల సమయంలో సయ్యద్ హై మద్, ముజాహిద్ అలియాస్ పత్తి ముజ్జు, ఇస్మాయిల్ అలి యాస్ తౌఫిక్, అటిక్, ఆబిద్, అదిల్, సర్ల బుచన్నా తదిత రులు కూలి వర్కర్ల తో కలిసి ప్లాట్‌లోకి బలవంతంగా చొచ్చు కు వచ్చి ఫెన్సింగ్ ధ్వంసం చేశా రు. బాధి తులు వారిని అడ్డుకో వడంతో తమ వద్ద ఉన్న అస లైన డాక్యుమెంట్లు లాక్కొని న కిలీ పత్రాలు చూపిస్తూ ఈ భూ మి తమదేనని బెదిరింపులకు దిగారు. తమను చంపేస్తామం టూ, కర్రలతో కొడతా మం టూ బెదిరించారని ఫిర్యాదులో పే ర్కొన్నారు. వారి ప్లాట్ ను త క్కువ ధరకు అమ్ముకోవలసిం దిగా లేదా వదిలివేయాలంటూ బెదిరింపులు చేశారని తెలిపా రు. ఒక నెల తరువాత, పత్తి ముజ్జు, వకులాభరణం ఆదినా థ్ ఇతరులతో కలిసి బాధితుల ను వినాయక్ చౌక్‌లోని ముజ్జు ఇంటికి పిలిపించి "ప్లాట్‌లకి కొంత డబ్బు ఇచ్చి తీసుకొండి, లేదా మేమిచ్చిన డబ్బులు తీ సుకుని ప్లాట్ వదిలివేయండి, లేదంటే మీ అంతు చూస్తాం" అని మరోసారి బెదిరించినట్టు తెలిపారు. వీరి దౌర్జన్యానికి భ యపడి ఇప్పటి వరకు పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయలేక పో యామని తెలిపారు. ఇంకా త మ ప్లాట్ స్థానాన్ని మార్చి నకి లీ పత్రాలు సృష్టించి సర్వే నెం. 346గా చూపిస్తూ అక్రమ ఫె న్సింగ్ నిర్మిస్తూ ఆక్రమణ ప్రయ త్నం చేస్తున్నారని పేర్కొన్నా రు. ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖ ప్రజలకు హామీ ఇస్తూ, ఇటువంటి అక్రమ ఆక్రమణల కే సుల్లో, భూ ఆక్రమణ కేసుల్లో అక్రమ ల్యాండ్ గ్రామర్‌లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధి తులకు న్యాయం చేయబడుతుందని, బాధితులు భయ పడకుండా ముందుకు వచ్చి పోలీసులను ఆశ్ర యించాలని కోరారు. చట్ట ప్రకారం చర్యలు తీసు కొని బాధితులకు న్యాయం చేయబడుతుందని పే ర్కొ న్నారు. మిగిలిన నిందితులను పట్టుకోవడంలో ప్రత్యే క బృందం ఏర్పాటు చేసి త్వరలో పట్టుకోవడం జరు గుతుందని తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ సీఐ కే ఫణిదర్, ఎస్ఐ విష్ణువర్ధన్ సిబ్బంది పాల్గొన్నారు.

---

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల ప్రారంభోత్సవానికి మాజీ కౌ న్సిలర్ లు

### కలేక్టర్‌కు ఫిర్యాదు



**ఆదిలాబాద్ టౌన్, జూలై 14 (ప్రజాజ్యోతి ):** ఇందిరమ్మ ఇళ్ల ఆమోద పత్రాలు, ఇంటి కొలతలు,ముగ్గు వే య డానికి అదిలాబాద్ పట్టణంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ముందుంటున్నారని, పదవి కాలం పూర్తి అయిన త ర్వాత ప్రభుత్వ కార్య కలా పా ల కు అహ్వా నించడం, వారు ప్రత్యక్షం గా పాల్గొనడం సమం జసం కాదని వారి ప్రమేయం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ కలేక్టర్ రాజర్షి షా కు వినతి పత్రం సమర్పించారు. వారి ని కచ్చితంగా ఆహ్వానిం చాలనే ఆదేశాలు ఏమైనా ఉ న్నాయా? పలుమార్లు మున్సి పల్ కమిషనర్ ని ఈ విషయం పై ప్రశ్నించగా దాట వేస్తున్నా రని కలెక్టర్ కి ఫిర్యాదు చేశా రు. మాజీ మున్సిపల్ కౌన్సిల ర్లని ఏ హొదాతో ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆమోద పత్రాలు ఇవ్వడానికి పిలుస్తున్నారని తె లుపాలని మాజీ కౌన్సిలర్లని పిలిచి వారితో ఆమోద పత్రా లు ఇవ్వాలని,ఇంటి నిర్మాణం ముగ్గులు వేయాలని ఆదేశాలు ఏమైనా ఉన్నాయా ప్రభుత్వ పరంగా లేదా ఈ విషయం పై వెంటనే చర్య తీసుకొని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ల ని ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమా నికి పిలువ వద్దు అని ఆదేశా లు ఇవ్వాలని కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ ఇళ్ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసి న ప్రత్యేక ఇందిరమ్మ కమిటీ స భ్యులను మాత్రమే పిలవాలని అందుకు ఆదేశాలు ఇవ్వాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు గుడిపల్లి నగేష్ కోరారు.

## వెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14 (ప్రజాజ్యోతి):** పెండింగ్ పనులను త్వరితగతి న పూర్తి చేయాలని జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా అధికారులను ఆ దేశించారు. సోమవారం సా యంత్రం కలెక్టరేట్ క్యాంప్ కా ర్యాలయంలో పొలంబాట రో డ్లు, గర్ల్స్ టాయిలెట్లు, గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడి కేంద్రాల నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా మంజూరైన పనులను ప్రారం భించి, పెండింగ్ పనులను త్వ రితగతిన పూర్తిచేయాలని అధి కారులను ఆదేశించారు. 512 పొలంబాట రోడ్లు (650 కిలో మీటర్లు) 34 కోట్లు, 118 బాలి కల మరుగుదొడ్లకు 2.36 కో ట్లు, 99 గ్రామపంచాయతీ భవ నాలకు 2.36 కోట్లు, 40 అంగ న్వాడి కేంద్రాల నిర్మాణాలకు 4.80 కోట్లు మంజూరై, పనులు నిర్మాణ దశలో ఉన్నాయని తె లిపారు. ఈ సమావేశంలో పం చాయతీరాజ్ ఈఈ శివరాం, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నా రు.

## 2025 - జాతీయ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల స్వీక రణ తేదీ పొడిగింపు

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని పాఠశాలల్లో విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయునీ, ఉ పాధ్యాయులు, ప్రధానోపాధ్యా యులు, ప్రధానోపాధ్యాయినీల నుండి 2025వ సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ ఉ పాధ్యాయ అవార్డు పురస్కా రం ఎంపిక కొరకు మానవ వన రుల మంత్రిత్వ శాఖ ఢిల్లీ వా రు దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నారని జిల్లా విద్యాశాఖ అధి కారి ఏనుగు శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖా స్తుల స్వీకరణ ఈ నెల 17 వర కు పొడిగించడం జరిగిందని, ఆసక్తి, అర్హత గల ఉపాధ్యా యులు ఆన్ లైన్ వెబ్సైట్ లో http:nationala wardstote achers.education.gov.inలో ఎంపిక, అర్హత వివరాలు తె లుసుకొని సంబంధిత ధ్రువ ప త్రాలు అప్ లోడ్ చేసి తేదీ 17 లోపు వారి యొక్క దరఖాస్తు ని నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. శ్రీని వాస్ రెడ్డి సూచించారు.

# కేజీబీవీ విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు

**కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 14 (ప్రజాజ్యోతి ):** జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశం కలెక్టర్ మాట్లాడుతూ, కేజీబీవీ విద్యాలయాల్లో నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పైకప్పుల లీకేజీలు, మరమ్మత్తులు, అదనపు మరుగుదొడ్లు, ఫ్లోరింగ్, తలుపులు, కిటికీలు తదితర అంశాలపై తహసీల్దార్లు, ఇంజినీరింగ్ అధికారులు నివేదిక అందజేయాలని సూచించారు. అవసరమైన చోట ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా పనులు చేపట్టాలని, దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. అనంతరం వైద్యాధికారులతో సమీక్షించిన కలెక్టర్, మండలాలలోని పిహెచ్‌సీలకు అనుబంధంగా సబ్ సెంటర్ల నిర్మాణంపై ప్రణాళిక రూపొందించాలన్నారు. నిర్మాణంలో ఉన్న సబ్ సెంటర్ల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతి నిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈఓ రామారావు, డీఎంహెచ్ఓ రాజేందర్, కేజీబీవీ సమన్వయకర్త సలోమి కరుణ, తహసీల్దార్లు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తుల

# భీమన్న దేవుడి పండుగలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14 (ప్రజాజ్యోతి ):** ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం భీమన్న దేవుడి పండుగ ను ఆ కులస్తులు ఘనంగా జ రుపుకున్నారు. ఆదిలాబాద్ లోని గాంధీ పార్క్ లోని భీమ న్న ఆలయంలో నిర్వహించిన పండుగలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పా ల్గొని భీమన్న దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం ముదిరాజ్ కులస్తులు శ్రీ కాంత్ రెడ్డి ని శాలువాతో స న్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గం యొక్క సంస్కృతి, సంప్రదా యాలు రాష్ట్ర వైవిధ్యాన్ని చా టుతాయని అన్నారు. భీమన్న దేవుడి పండుగ మనకు ఈ గొప్ప వారసత్వాన్ని, మన ఐ క్యతను, మన సామాజిక బా ధ్యతను గుర్తు చేస్తుందన్నారు. రానున్న తరాలకు మన చరిత్ర, సంస్కృతిని తెలి యజేయా ల్సిన బాధ్యత అందరిపై ఉంద న్నారు. ముదిరాజుల సంక్షేమా నికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తూ వారిని అన్ని రం గాల్లో అభివృద్ధి పర్చేలా కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం ప్రతిని ధులు దారవేణి రాము ముది రాజ్, దార్శ రవి ముదిరాజ్, బొ ద్ది సంతోషి ముదిరాజ్, ముది రాజ్ కులస్తులు, మావల మం డల అధ్యక్షుడు ధర్మపురి చంద్ర శేఖర్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, రేండ్ల రాజన్న, ది నేష్, అక్షయ్ తదితరులు పా ల్గొన్నారు.






# ఫ్రీ ఫైర్ గేమ్స్‌తో విద్యార్థుల భవిష్యత్తు తారుమారు

- పిచ్చెక్కిస్తున్న యువత కేరింతలు
- విద్యార్థుల జీవితాన్ని కాలరాస్తున్న గేమ్ ను నిషేధించాలంటున్న
- విద్యావేత్త ఆమంద శంకర్

**ఖానాపూర్, జూలై 14 (ప్రజాజ్యోతి ):** గూగుల్లో వింత గేమ్ లతో విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తున్న సంఘటనలు కోకొల్లలు. ఇదే తరహాలో పబ్జి గేమ్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ విద్యా ర్థుల భవిష్యత్తును తారుమారు చేసిన సంగతి అందరికి తెలిసిందేనని ఖానాపూర్ పట్టణానికి చెందిన విద్యావేత్త అమందాశంకర్ అన్నారు. గతంలో పబ్జీ గేమ్ పిల్లల, యువకుల జీవితాలను పాడు చేయగా, ఇప్పుడు ఫ్రీ ఫైర్ వీడియో గేమ్ దాని స్థానం ను ఆక్రమించి పిల్లల, యువకుల విలువైన జీవితాలను నాశనం చేస్తుంది. చదు వులకు ఎగనామం పెట్టి ఫ్రీ ఫైర్ గేమ్‌తో ఎంతో మంది విద్యార్థులు కాలక్షేపం చేస్తున్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో అత్యధికంగా డౌన్లోడ్ చేసుకున్న ఆటగా ఫ్రిపేర్ ఉందని గూగుల్ చెబుతుంది. ఈ ఆటకు బానిసైన వాల్లు అను నిత్యం ఈ ఆటలో లీనమై వాల్ల బంగారు భవి ష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఈ వీడియో గేమ్ గారినా అనే సింగపూర్ కంపెనీ అభివృద్ధి చేసి ప్రచురించిన రాయల్ గేమ్.

ఇది 2019లో ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా డౌన్లోడ్ చేయబడిన మొబైల్ గేమ్ అయ్యింది. ఈ ఆట చాలా ప్రమాదకరమైనది ఒకసారి విద్యార్థులు ఈ ఆటకు అలవాటు పడితే, వాల్లకి చదువు మీద ధ్యాస ఉండదు చదవాలనే కోరిక ఉండదు. ఇటు వంటి ప్రమాదకరమైన మొబైల్ గేమ్ ఖానాపూర్ పట్టణంలో హల్చల్ చేస్తుంది. సాయంత్రం పాఠశాల నుండి వచ్చిన తర్వాత విద్యార్థులు, కొంతమంది యువకులు ఈ ఆటలో నిమగ్నమై పోతు న్నారు. ఈ ఆటను ఒక్కరే కాకుండా కొంతమంది కలిసి ఆడుతారు. ప్రపంచంలో ఎక్కడో ఉన్న వ్యక్తితో కూడా కలిసి ఈ ఆట ఆడవచ్చు. ఈ ఆటలో శత్రువుల గ్రూపు, మిత్రుల గ్రూపు ఉంటుంది. ఈ ఆటలో శత్రువుల గ్రూపు ను చంపడమే వీరి టార్గెట్. ఒకవేళ వారి గ్రూప్ వ్యక్తి ఎవరైనా చనిపోతే తిరిగి ప్రాణం పోస్తారు. ఈ ఆటలో ఎక్కడో ఉన్న వ్యక్తులను మిత్రులుగా చేసుకొని వారితో మాట్లాడుతూ ఆట ఆడుతారు. చంపర చంపు, కొట్టరా కొట్టు, నీ వెనుక శత్రువు ఉన్నాడు జాగ్రత్త, అక్కడే ఆగు అంటూ పిచ్చి పట్టినట్లు అరుస్తూ ఆట ఆడుతారు. చాలామంది విద్యార్థులు ఇలా ఆట ఆడుతూ వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. కొంత మంది ఆటలో డైమండ్స్ కొనుక్కోవడానికి డబ్బులు వెచ్చిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ ఆట ఆడుతున్నప్పుడు వారికి టైం తెలువదు, ఆకలి తెలవదు, దాహం తెలవదు. ఈ ఆట ఆడేవారు సరైన సమయానికి భోజనం చేయక, సక్రమంగా బడికి పోక, సరిగా నిద్రపోక వారి భవిష్యత్తును, ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటారు. ఈ ఆట ఆడేటప్పుడు వీళ్ళ



ముఖ కవళికలు చూస్తే ఈ ఆటకు వీరు ఎంతగా బానిసైనారో అర్థమవుతుంది.

విద్యార్థుల యువకుల జీవితాలతో చెలగాట మాడుతున్న ఈ ఆటను రద్దు చేసే దిశగా ప్రభు త్వాలు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఆట ఆడుతున్న వాళ్ళని పోలీసులు అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇవ్వాలని ప్రజలు కోరు తున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విడియో గేమ్స్ వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరిం చాలని అంటున్నారు. తల్లిదండ్రులు పిల్లలకు వీలైనంత మట్టుకు సెల్ ఫోన్లు ఇవ్వవద్దని, సెల్ ఫోన్లు ఇచ్చి వాళ్ళ బంగారు జీవితం ను నాశనం చేయవద్దని కోరుతున్నారు.